శ్రీరస్తు

ఇంద్ర కృత శ్రీ లక్ష్మీ స్తోత్రమ్

శుభమస్తు

- భావార్థముతో -



అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

ఇంద్రకృత(స్తుత) లక్ష్మీ స్తోత్రమ్

ఒకసారి దుర్వాస మహర్షి ఆకాశ గమనం చేస్తుండగా, ఐరావతం పై వస్తున్న ఇంద్రుడు తారసపడ్డాడు. దుర్వాసుడు ఎంతో ప్రేమతో ఒక దివ్యమైన మాలను ఇంద్రునికి ఇచ్చాడు. ఆయన దానిని ఐరావతమునకు ఇచ్చాడు. ఐరావతం ఆ మాలను క్రిందికి విసిరి కొట్టింది. దీనిని అవమానంగా భావించిన దుర్వాసుడు ఇంద్రుడు తన సకల ఐశ్వర్యాలను, బోగభాగ్యాలను కోల్పోతాడని శపిస్తాడు. ఆ శాపం వలన ఇంద్రుడు తన సకల ఐశ్వర్యాలను, అధికారాలను కోల్పోయాడు. తదనంతర కాలంలో క్షీరసాగర మధన సమయంలో ఉద్భవించిన లక్ష్మీ దేవిని ప్రార్థించి ఇంద్రుడు పోగొట్టుకున్న ఐశ్వర్యాలను, అధికారాలను తిరిగి పొందుతాడు. అప్పుడు ఆయన చేసిన స్తోత్రమే ఇంద్రకృత(స్తుత) లక్ష్మీ స్తోత్రమ్.

దేవీ భాగవతం నవమ స్కంధంలో 42వ అధ్యాయంలో ఈ ఇంద్ర కృత లక్ష్మీ స్తోత్రమ్ ఉంది. ఇది అపూర్వ స్తోత్రమ్. నువ్వు యథాశక్తిగా లక్ష్మిని పూజించి అమ్మని స్తోత్రం చెయ్యి. ఆ సోత్రం నువ్వే రాయి అన్నాడు విష్ణువు. ఇంద్రుడు పండితుడు బృహస్పతి శిష్యుడు కనుక ఈ స్తోత్రాన్ని ఆయనే స్వయంగా రాయడం జరిగింది.

అమ్మా నువ్వు సకల సంపదలకి మూలకారకురాలివి. నీవే సర్వ స్వరూపిణివి. స్వర్గంలో స్వర్గ లక్ష్మిగా, మహారాజుల దగ్గర రాజ్యలక్ష్మిగా, మా ఇళ్లల్లో గృహలక్ష్మి (భార్యా రూపంలో) గా గృహ దేవతగా ఉంటావు. కామధేనువుగా, యజ్ఞంలో దక్షిణగా, అదితికి దేవమాతగా నువ్వే ఆవిర్భవించావు. కమల అనే పేరుతో వుంటావు. విష్ణు స్వరూపిణివి, భూదేవివి, ఓర్పు కలిగిన దానివి. నువ్వు లేని జీవి ఎందుకు పనికిరాదు. మా అందరికీ జ్ఞానం, సౌభాగ్యం, విద్య, పరాక్రమం అన్నీ నువ్వే ఇవ్వాలి. అని పరి పరి విధముల ప్రార్థించగానే అప్పుడు లక్ష్మీదేవి ప్రత్యక్షమై ఆయనకు ఒక మంత్రం ఉపదేశించింది. ఆ మంత్రమే వ్యూహలక్ష్మీ మహా మంత్రము. "ఓం శ్రీ – ఓం నమః – పరమ లక్ష్మై – విష్ణు వక్షః స్థితాయై – రమాయై – ఆశ్రిత తారకాయై – నమో వంధిజాయై నమః". – వేంకటేశ్వర స్వామి వక్షస్థలంపైనున్న లక్ష్మిని వ్యూహలక్ష్మి అంటారు. ఈ మంత్రం ఇంద్రుడికిచ్చి యథాశక్తి జపం చేయి అప్పుడు క్షీరసాగర మథనం సులభముగా సాగుతుంది. అందులోంచి నేను పుడతాను.

– – –

ఇంద్ర కృత శ్రీ లక్ష్మీ స్తోత్రమ్ - భావార్థముతో -

01. ఓం నమః కమలవాసిన్యై నారాయణ్యై నమో నమః।
కృష్ణప్రియాయై సతతం మహాలక్ష్మ్యై నమో నమః॥

పద్మాసనస్థితయై, నారాయణీ స్వరూపముగా, కృష్ణప్రియగా, మహాలక్ష్మిగా వెలసిన దేవికి మరల మరల సమస్కరిస్తున్నాను.

02. పద్మపత్రేక్షణాయై చ పద్మాస్యాయై నమో నమః।
పద్మాసనాయై పద్మిన్యై వైష్ణవ్యై చ నమో నమః॥

పద్మపత్రముగా, నారాయణుని దేవేరిగా, వైష్ణవిగా, పద్మములో స్థితురాలైన దేవికి మరల మరల నమస్కరిస్తున్నాను.

03. సర్వసంపత్స్వరూపిణ్యై సర్వారాధ్యై నమో నమః।
హరిభక్తిప్రదాత్ర్యై చ హర్షదాత్ర్యై నమో నమః॥

ఐశ్వర్య స్వరూపిణిగా, అందరిచే స్తుతించబడుతూ, భక్తులందరికీ హరిభక్తి ప్రదాయినిగా, సంతోష ప్రదాయినిగా ఉన్న దేవికి మరల మరల నమస్కరిస్తున్నాను.

04. కృష్ణవక్షఃస్థితాయై చ కృష్ణేశాయై నమో నమః।
చంద్రశోభాస్వరూపాయై రత్నపద్మే చ శోభనే॥

కృష్ణుని వక్షస్థలములో కొలువై, కృష్ణుని నీడలా వెంబడిస్తూ, చంద్రకాంతిని బోలి, పద్మమణి వలె ప్రకాశించు దేవికి మరల మరల నమస్కరిస్తున్నాను.

05. సంపత్త్యధిష్ఠాతృదేవ్యై మహాదేవ్యై నమో నమః।
నమో వృద్ధిస్వరూపాయై వృద్ధిదాయై నమో నమః॥

సంపత్ సమృద్ధిని కలిగించి, జగదీశ్వరిగా, వృద్ధి స్వరూపిణిగా, సంపదతో ఆశీర్వదించే దేవికి మరల మరల నమస్కరిస్తున్నాను.

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

06. వైకుంఠే యా మహాలక్ష్మీః యా లక్ష్మీః క్షీరసాగరే।
స్వర్గలక్ష్మీరింద్రగేహే రాజలక్ష్మీః నృపాలయే॥

వైకుంఠములో మహాలక్ష్మిగా, క్షీరసాగరమునుండి ఉద్భవించి, ఇంద్రపురములో స్వర్గలక్ష్మిగా విలసిల్లే దేవికి మరల మరల నమస్కరిస్తున్నాను.

07. గృహలక్ష్మీశ్చ గృహిణాం గేహే చ గృహదేవతా।
సురభిస్సాగరే జాతా దక్షిణా యజ్ఞకామినీ॥

గృహములో గృహ దేవతగా ఉన్న గృహలక్ష్మిగా, క్షీర సముద్రము నుండి అమృతముతో సహా ఉద్భవించిన మహాలక్ష్మిగా, దక్ష యజ్ఞమునకు వెళ్ళిన సతీ దేవివైన దేవికి మరల మరల నమస్కరిస్తున్నాను.

08. అదితిర్దేవమాతా త్వం కమలా కమలాలయే।
స్వాహా త్వం చ హవిర్దానే కన్యాదానే స్వధా స్మృతా॥

సుర మాతయైన 'అదితి'గా, పద్మములో వసించే 'కమల'గా, యజ్ఞములలో సమర్పించే పదార్థములను స్వీకరించే "స్వాహా" స్వరూపముగా, పితృ దేవతలకు సమర్పించే పదార్థములను స్వీకరించే "స్వధా" స్వరూపముగా విరాజిల్లే దేవికి మరల మరల నమస్కరిస్తున్నాను.

09. త్వం హి విష్ణుస్వరూపా చ సర్వాధారా వసుంధరా।
శుద్ధసత్వస్వరూపా త్వం నారాయణపరాయణా॥

విష్ణు స్వరూపముగా, సకలమును భరించే భూదేవిగా, అన్నిటిలోని పవిత్ర సారముగా, నిత్యం నారాయణ స్మరణాసక్తురాలివైన దేవికి మరల మరల నమస్కరిస్తున్నాను.

10. క్రోధహింసావర్జితా చ వరదా శారదా శుభా।
పరమార్థప్రదా త్వం చ హరిదాస్యప్రదా పరా॥

క్రోధము, హింసను త్యజించినదిగా, జ్ఞాన స్వరూపిణిగా ఆశీర్వదిస్తూ, సకల ఐశ్వర్య ప్రదాయినిగా, విష్ణుభక్తులను కనికరించే దేవికి మరల మరల నమస్కరిస్తున్నాను.

11. యయా వినా జగత్సర్వం భస్మీభూతమసారకం।
జీవన్మృతం చ విశ్వం చ శశ్వత్సర్వం యయా వినా॥

ఏ తల్లి స్మరణ లేకుండా ఈ జగత్తు అంతా నిస్సారమై భస్మరూపమై ఉంటుందో, ఎవరి అస్తిత్వం లేకపోతే ఈ విశ్వమంతా జీవన్మృతమై ఉంటుందో, అటువంటి దేవికి మరల మరల నమస్కరిస్తున్నాను.

12. సర్వేషాం చ పరా మాతా సర్వబాంధవరూపిణీ।
ధర్మార్థకామమోక్షాణాం త్వం చ కారణరూపిణీ॥

ప్రతి జీవికి పవిత్రమైన మాతృస్వరూపమై, సకల జీవులకు మిత్ర, బంధు స్వరూపమై, సకల ధర్మములకు ప్రతిరూపమై, సంపద, కోరిక, అంత్యమున ముక్తి స్వరూపమైన దేవికి మరల మరల నమస్కరిస్తున్నాను.

13. యథా మాతా స్తనాంధానాం శిశూనాం శైశవే సదా।
తథా త్వం సర్వదా మాతా సర్వేషాం సర్వరూపతః॥

జీవుల బాల్యములో మాతృ స్వరూపముగా అందరినీ తన స్తన్యముతో పోషిస్తూ, అందరి సంక్షేమమును, నిరంతరం, ఎల్లప్పుడూ గ్రహించే దేవికి మరల మరల నమస్కరిస్తున్నాను.

14. మాతృహీనస్స్తనాన్ధస్తు స చ జీవతి దైవతః
త్వయా హీనో జనః కోఽపి న జీవత్యేవ నిశ్చితమ్॥

మాతృ స్తన్యము లేని బిడ్డలు, భగవంతుని దయకై ఎదురు చూస్తున్నపుడు, వారికి దయా స్వరూపిణిగా నీవే దిక్కుగా ఉండి పోషించే దేవికి మరల మరల నమస్కరిస్తున్నాను.

15. సుప్రసన్నస్వరూపా త్వం మాం ప్రసన్నా భవాంబికే।
వైరిగ్రస్తం చ విషయం దేహి మహ్యం సనాతని॥

నిత్యం సంతోష స్వరూపిణిగా, జీవుల పట్ల అనుగ్రహ దాయినిగా, శత్రువుల చేతులలో పడకుండా, నన్ను అనుగ్రహించే దేవికి మరల మరల నమస్కరిస్తున్నాను.

16. అహం యావత్త్వయా హీనా బంధుహీనశ్చ భిక్షుకః।
సర్వసంపద్విహీనశ్చ తావదేవ హరిప్రియే॥

నీ దయలేక నేను - మిత్రులు, బంధువులు లేని, సంపదలు లేని - బిచ్చగాడిని తల్లీ, నన్ను పాలించవలసినదిగా ఈ జగత్తుకు తల్లియైన దేవిని మరల మరల ప్రార్థిస్తున్నాను.

17. రాజ్యం దేహి శ్రియం దేహి బలం దేహి సురేశ్వరి।
కీర్తి దేహి ధనం దేహి యశో మహ్యం చ దేహి వై॥

నన్ను కరుణించి, నాకు రాజ్యమును, బలమును, కీర్తి యశస్సులను, ప్రసాదించవలసినదిగా జగదీశ్వరియైన తల్లిని మరల మరల ప్రార్థిస్తున్నాను.

18. కామం దేహి మతిం దేహి భోగాన్దేహి హరిప్రియే।
జ్ఞానం దేహి చ ధర్మే సర్వసౌభాగ్యమీప్సితమ్॥

నా సమస్త కోరికలను తీర్చి, బుద్ధిని, భోగములను, జ్ఞానమును, ధర్మమును, సర్వ సౌభాగ్యములను ప్రసాదించవలసినదిగా జగన్మాతను మరల మరల ప్రార్థిస్తున్నాను.

19. ప్రభావ చ ప్రతాపం చ సర్వాధికారమేవ చ।
జయం పరాక్రమం యుద్ధే పరమైశ్వర్యమైవ చ॥

పరాక్రమమును, యుద్ధములలో జయమును, సకల అధికారములను, సకల ఐశ్వర్యములను ప్రసాదించవలసినదిగా జగన్మాత మహాలక్ష్మి దేవిని మరల మరల ప్రార్థిస్తున్నాను.

20. ప్రణానామస అశ్రునేత్రో మూర్ధానచైవ పునః పునః।
బ్రహ్మ శంకరశ్చైవ శేషో ధర్మశ్చ కేశవ॥

బ్రహ్మ, శివ, ఆదిశేష, యమ, విష్ణువులచే పరివేష్టితురాలైన మహాలక్ష్మికి, శిరసు వంచి, నీరు నిండిన కన్నులతో, మరల మరల ప్రార్థిస్తున్నాను.

21\. సర్వే శత్రు పరిహారం సురారిదేచ పునః పునః।
దేవేభ్యశ్చ వరం దత్వా పుష్పమాలాం మనోహరం॥

సర్వ దేవతా పరిరక్షణార్ధం ప్రభవించి, వారికి వరములను ప్రసాదించిన శ్రీ మహాలక్ష్మిని నన్ను కరుణించవలసినదిగా మరల మరల ప్రార్ధిస్తున్నాను.

22\. కేశవాయదదౌ లక్ష్మీ సంతుష్ట సురసమ్మతి।
యయుర్ దేవ సంతుష్ట స్వం స్వం స్థానం గతః॥

విష్ణు దేవునిచే మహాలక్ష్మి రూపములో అనుగ్రహింపబడిన సకల దేవతలు, వరములను పొంది, తమ తమ స్వస్థలాలకు తిరిగి వెళ్లారు.

23\. ధాత్వా శుభ ఆశీషం దౌ శతేవేభ్య ప్రీతిపూర్వకం।
ఇదం స్తోత్రం మహా పుణ్యం త్రిసంధ్యం యః పఠేత్ నరః॥

ఈ విధముగా ఇంద్రునకు తన ఆశీస్సులను అందచేసిన శ్రీ మహాలక్ష్మి – "ఏ మనుజుడైతే నిత్యం ప్రాతః కాలంలోనూ, సాయం సంధ్యా సమయంలోనూ స్మరిస్తాడో, అతడు నాచే సకల ఐశ్వర్యములను ప్రసాదించబడతాడు – అని వరమిచ్చింది.

24\. కుబేర తుల్యసా భవేత్ రాజరాజేశ్వరో మహాన్।
పంచలక్ష జపేనైవ స్తోత్ర సిద్ధి భవేత్ రుణ॥

ఈ స్తోత్రమును అయిదు లక్షల సార్లు పఠించినవారు దైవికమైన శక్తులను పొందటమే కాక, కుబేరునితో సమానమైన ఐశ్వర్య వంతులవుతారు.

25\. సిద్ధ స్తోత్రం యతి పఠేత్ మాస మేకాంతు సంతతం'
మహా సుర రాజేంద్రో భవిష్యతి న సంశయః॥

ఈ స్తోత్రమును నెలరోజుల పాటు క్రమం తప్పక పఠించినవారు దేవతల రాజైన ఇంద్రునితో సమానమైన వారు అవుతారు.

ఇతి ఇంద్రకృత లక్ష్మీ స్తోత్రమ్ సంపూర్ణమ్

– – – = = = – – –




www.jnanakadali.com
Slide-1
శ్రీ స్తుతి
హరిః ఓం
సింహాసనగత శ్శక్ర స్సంప్రాప్య త్రిదివం పునః |
దేవరాజ్యే స్థితో దేవీం తుష్టావాబ్జకరాం తతః ||
ఇంద్ర ఉవాచ:
నమస్యే సర్వలోకానాం జననీ మబ్జసంభవామ్ |
శ్రియ మున్నిద్ర పద్మాక్షీం విష్ణు వక్షస్థలస్థితామ్ ||
పద్మాలయాం పద్మకరాం పద్మపత్ర నిభేక్షణామ్ |
వందే పద్మముఖీం దేవీం పద్మనాభప్రియామహమ్ |
త్వం సిద్ధి స్త్వం స్వధా స్వాహా సుధా త్వం లోకపావని |
సంధ్యా రాత్రిః ప్రభా భూతి ర్మేధా శ్రద్ధా సరస్వతీ ||
యజ్ఞవిద్యా మహావిద్యా గుహ్యవిద్యాచ శోభనే -
ఆత్మవిద్యాచ దేవి త్వం విముక్తి ఫలదాయినీ ||
ఆన్వీక్షకీ త్రయీ వార్తా దండనీతి స్త్వమేవ చ |
సౌమ్యాసౌమ్యై ర్జగద్రూపై స్త్వయైత ద్దేవి పూరితమ్ |
కా త్వన్యా త్వామృతే దేవి సర్వయజ్ఞమయం వపుః |
అధ్యాస్తే దేవదేవస్య యోగిచింత్యం గదాభృతః ||
త్వయా దేవి పరిత్యక్తం సకలం భువనత్రయమ్ |
వినష్టప్రాయ మభవత్ త్వయేదానీం సమేధితమ్ ||
దారాః పుత్రా స్తథాగారా స్సుహృ ద్ధాన్య ధనాదికమ్ |
భవ త్యేత న్మహాభాగే నిత్యం త్వద్వీక్షణా న్నృణామ్
శరీరారోగ్య మైశ్వర్యం అరిపక్షక్షయ స్సుఖమ్ |
దేవి త్వద్దృష్టి దృష్టానాం పురుషాణాం నదుర్లభమ్ ||
త్వం మాతా సర్వలోకానాం దేవదేవో హరిః పితా |
త్వయైత ద్విష్ణునా చాంబ జగద్వ్యాప్తం చరాచరమ్ ||
మా నః కోశం తథా గోష్ఠం మా గృహం మా పరిచ్ఛదమ్ |
మా శరీరం కళత్రంచ త్యజేథా స్సర్వ పావని
మా పుత్రా న్మా సుహృద్వర్గం మా పశూన్మా విభూషణమ్ |
త్యజేథా మమ దేవస్య విష్ణో ర్వక్షస్థలాలయే |
సత్త్వేన సత్య శౌచాభ్యాం తథా శీలాదిభి ర్గుణైః
త్యజ్యంతే తే నరా స్సద్య స్సంత్యక్తా యే త్వయామలే |
త్వయా విలోకితా స్సద్య శ్శీలాద్యై రఖిలైర్గుణైః |
కులైశ్వర్యైశ్చ యుజ్యంతే పురుషా నిర్గుణా అపి ||
స శ్లాఘ్య స్స గుణీ ధన్య స్స కులీన స్స బుద్ధిమాన్ |
స శూర స్సచ విక్రాంతో యస్త్వయా దేవి వీక్షితః ||
సద్యో వైగుణ్య మాయాంతి శీలాద్యా స్సకలా గుణాః
పరాఙ్ముఖీ జగద్ధాత్రీ యస్యత్వం విష్ణు వల్లభే


www.jnanakadali.com
Slide-2
శ్రీ స్తుతి
న తే వర్ణయితుం శక్తా గుణాన్ జిహ్వాపి వేధసః |
ప్రసీద దేవి పద్మాక్షి మా స్మాం స్త్యాక్షీః కదాచన ||
పరాశర ఉవాచ
ఏవం శ్రీస్సంస్తుతా సమ్యక్ ప్రాహ దేవీ శతక్రతుమ్ |
శృణ్వతాం సర్వదేవానాం సర్వభూతస్థితా ద్విజ |
శ్రీరువాచ:
పరితుష్టాస్మి దేవేశ స్తోత్రం తే హరే |
వరం వృణీష్వ యస్త్విష్టో వరదాహం తవాగతా ||
ఇంద్ర ఉవాచ:
వరదా యది మే దేవి వరార్హో యదిచా ప్యహమ్
త్రైలోక్యం న త్వయా త్యాజ్యం ఏషమే స్తు వరః పరః ||
స్తోత్రేణ యస్తథైతేన త్వాం స్తోష్య త్యబ్ధి సంభవే |
స త్వయా న పరిత్యాజ్యో ద్వితీయో స్తు వరో మమ
శ్రీ రు వాచ:
త్రైలోక్యం త్రిదశశ్రేష్ఠ న సంత్యక్ష్యామి వాసవ
దత్తో వరో మయా యస్తే స్తోత్రారాధనతుష్టయా ||
యశ్చ సాయం తథా ప్రాత స్తోత్రేణానేన మానవః
మాం స్తోష్యతి న తస్యాహం భవిష్యామి పరాఙ్ముఖీ ||
శ్రీ పరాశర ఉవాచ:
ఏవం దదౌ వరాన్ దేవీ దేవరాజాయ వై పురా |
మైత్రేయ శ్రీ ర్మహాభాగా స్తోత్రారాధన తోషితా ||
ఇతి సకలవిభూ త్యావాప్తి హేతుః
స్తుతి రియ మింద్రముఖోద్గతాహి లక్ష్మ్యాః
అనుదిన మిహ పఠ్యతే నృభిర్యైః
వసతి న తేషు కదాచిద ప్యలక్ష్మీః
ఓం తత్ సత్.
వాసుదేవ ॥